# తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్

Recognised by the Govt. of A.P. Vide G.O. 15 Edn., Dt. 13.01.1988, Permanent Member of A.P.S.C.S.J. Staff Council Vide G.O. Ms.No. 287 GAD Dt. 09.07.1997

(AFFILIATED TO SCHOOL TEACHERS' FEDERATION OF INDIA)

Chennupati Bhavan,Gaganmahal Road No.7, Domalguda, Hyd.-29;Ph .No: 27677242 Fax No: 27650366. email: utftelangana2014@gmail.com

అధ్యక్షులు : ఎ.నర్సిరెడ్డి,ప్ర.ఉ. 9490300678

ప్రధానకార్యదర్శి : చావ రవి,స్కూ.అ. 9490300571


ప్రచురణార్థము

Date: 18-10-2016

## అన్ని జిల్లాలకు ఒకేస్థాయి డిఇఓలను నియమించాలి
## ప్రమాణాల మెరుగుదలకు తక్షణ చర్యలు చేపట్టాలి

-TSUTF

రాష్ట్రంలో 31 జిల్లాలకు ఒకేస్థాయి జిల్లా విద్యాశాఖాధికారులను నియమించాలని, అందుకు వీలుగా 21 కొత్త జిల్లాలకు డిఇఓ పోస్టులను మంజూరు చేసి దిగువస్థాయి అధికారులకు పదోన్నతి ద్వారా వాటిని భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

10 జిల్లాలకు రెగ్యులర్ డిఇఓలను, 21 కొత్త జిల్లాలకు డిప్యూటీ డిఇఓలు, అసిస్టెంట్ డైరెక్టర్‌లు, ఎస్‌సిఇఆర్‌టి లెక్చరర్లను స్థాయిపెంచకుండా డిఇఓలుగా నియమించటం సమంజసం కాదని టిఎస్‌యుటిఎఫ్ అభిప్రాయపడుతున్నది. ఇంకా ఉన్నత పాఠశాలల పర్యవేక్షణ కోసం అన్ని జిల్లాలలో ప్రతి 40 ఉన్నత పాఠశాలలకు ఒక ఉపవిద్యాశాఖాధికారిని నియమించాలని ఆ మేరకు అవసరమైన పోస్టులు మంజూరు చేయాలని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.నర్సిరెడ్డి, చావ రవిలు డిమాండ్ చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యతా ప్రమాణాలమెరుగుదలకు అవసరమైన తక్షణ చర్యలను ప్రభుత్వం చేపట్టాలని, అందుకుగాను వెంటనే ఉపవిద్యాధికారి, మండల విద్యాధికారి పోస్టులను భర్తీచేసి పర్యవేక్షణా వ్యవస్థను పటిష్టపరచాలని, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని, ఉపాధ్యాయులకు వృత్త్యంతర శిక్షణ అందించాలని, పాఠశాలలకు మౌలిక వసతి సౌకర్యాలను కల్పించాలని టిఎస్‌యుటిఎఫ్ డిమాండ్ చేసింది.

ఎ.నర్సిరెడ్డి
అధ్యక్షులు

చావ రవి
ప్రధాన కార్యదర్శి